24-07-2025
గురువారం
మల్కాజిగిరి
jayabherinews
JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 03 | సంచిక : 61 | పేజీలు : 8 | వెల : 5
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
JB జయభేరి




తెలంగాణలో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి ఢిల్లీ వచ్చినట్టు వివరించారు.

## 42 శాతం రిజర్వేషన్లతో
# స్థానిక ఎన్నికలు

**జయభేరి, ఢిల్లీ:**

బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు, అలాగే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని అన్నారు. రాష్ట్ర హైకోర్టు 90 రోజుల్లో స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పలువురు ఎంపీలతో కలిసి ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. "ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీని, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే గారిని కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే (SEEEPC) జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన శాస్త్రీయ విధానాలను వివరిస్తాం. తర్వాత ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలను కలిసి వివరించి వారి మద్దతు కోరుతాం. తద్వారా సమన్వయంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం. 42 శాతం BCReservations సంబంధించి తెలంగాణ శాసనసభలో అన్ని పక్షాలు మద్దతు పలికాయి. తెలంగాణలో 4 ఫిబ్రవరి 2024 రోజున ప్రారంభించి 4 ఫిబ్రవరి 2025 నాటికి సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వేను పూర్తి చేశాం. అందుకే ఫిబ్రవరి 4 ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నాం. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు వెల్లడించారు. సర్వే వివరాల పై మంత్రిమండలి ...మిగతాది 2 లో

# మల్దీవుల పర్యటనలో మోడీ



**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 23 :**

ఒకప్పుడు అధికారంలోకి రావడానికి ఆ దేశ అధ్యక్షుడు నోటికి పని చెప్పారు.. ఇండియా అవుట్ అంటూ.. అహంకారంతో చెలరేగిపోయాడు.. దీంతో వాణిజ్యం దెబ్బతింది.. పర్యాటకం కకలా వికలం అయ్యింది.. ఒకప్పుడు పర్యాటక సంపదతో బతికి బట్టకట్టిన దేశం.. ప్లీజ్ భారతీయులారా.. మా దేశాన్ని సందర్శించండి.. ఇకపై అలా అనడం.. అంటూ ప్రాధేయపడింది.. అలా అన్న దేశం ఏదో ఇప్పుడు ఓ క్లారిటీ వచ్చి ఉంటుంది.. ఆ దేశం ఏదో కాదు మాల్దీవులు.. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు చేసిన వ్యాఖ్యలు రెండేళ్ల క్రితం దుమారం రేపాయి.. ఈ క్రమంలో కేంద్రంలోని మోదీ సర్కార్ అనుసరించిన తీరు.. మాల్దీవుల ఆర్థిక వ్యవస్థను దెబ్బకొట్టింది.. చివరకు మా దేశంలో పర్యటించండి అనేస్థాయికి మాల్దీవులు దిగజారేలా చేసింది.. దీనికి ప్రధాన కారణం.. ప్రధాని మోదీ అనుసరించిన విధానాలే..ఆ తర్వాత క్రమంగా చైనాతో దగ్గరగా ఉండే.. మాల్దీవుల దేశం భారత్ తో బంధాలను మరింత పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటోంది.. ఈ క్రమంలో ఆ దేశ అధ్యక్షుడు భారత్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీతో భేటీ అయి.. ...మిగతాది 2 లో

# ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు



- మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో
- నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు
- ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డ హరీశ్‌రావు

**జయభేరి, హైదరాబాద్, జూలై 23 :**

ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డారు. గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీని సైతం లైబ్రరీకి తీసుకొచ్చి బూటకపు హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయారా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావు, గ్రంథాలయాలు అని గుర్తు వచ్చాయా అని నిలదీశారు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యార్థులు, ...మిగతాది 2 లో



# రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ

- 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తయిన సందర్భంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసింది!
- ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**జయభేరి, హైదరాబాద్ :**

ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 9, 2023 న ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు ఆదా చేసుకున్నారు వారికి శుభాకాంక్షలు. మునిగి పోతున్న పడవ ఎందుకు ఎక్కుతారు అని ఆరోజు అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది. మునిగిపోతున్న పడవ కాదు ...మిగతాది 2 లో

# అవకాశాలను అందిపుచ్చుకుంటాం



- పరిపాలనలో ఎఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు
- ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ కోర్సులతో కరిక్యులమ్ లో మార్పులు
- డిజిటల్ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి యుఎఈ సహకారం తీసుకుంటాం
- ఇన్వెస్టోపియా – ఆంధ్రప్రదేశ్ సదస్సులో మంత్రి నారా లోకేష్

**జయభేరి, విజయవాడ:**

డేటా విప్లవం ద్వారా అంతర్జాతీయంగా వచ్చే అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఆంధ్రప్రదేశ్ ముందువరుసలో నిలుస్తోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. విజయవాడ నోవాటెల్ హోటల్ లో ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు ఆధ్వర్యాన జరిగిన ఇన్వెస్టోపియా గ్లోబల్ - ఆంధ్రప్రదేశ్ సదస్సులో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఐ & డాటా సెంటర్లపై జరిగిన చర్చలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. సౌత్ ఏషియాలోనే తొలి 152 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ ఏపి రాజధాని అమరావతిలో జనవరిలో ఆవిష్కృతం ...మిగతాది 2 లో

# గంజాయి బ్యాచ్ ఆరాచకాలు

2 లో




# వేటు పడింది.. భారత ఉపరాష్ట్రపతి..!?

...మిగతాది 2 లో

మొదటిపేజీ తరువాయి

## ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై

నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని మీ నాయకుడిని విద్యార్థులు నిలదీసినందుకు, ఈరోజు గ్రంథాలయాల్లో నిషేధాజ్ఞలు ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక విధంగా, అధికారం పక్షంలోకి రాగానే మరొక విధంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని తెలిపారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు.జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని.. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని.. 20నెలల్లో 12వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నావని ధ్వజమెత్తారు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని అన్నారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మల్దీవుల పర్యటనలో మోడీ

పలు విషయాలపై క్లారిటీ ఇచ్చి మరి తమ దేశంలో పర్యటించాలని కోరారు.. దీంతో భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాల్దీవుల పర్యటిస్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.. చైనా అనుకూలుడిగా కనిపించే మొహమ్మద్ ముయిజు 2023 నవంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించే దిశగా అడుగులు వేయడం.. ఇదే సమయంలో ప్రధానమంత్రి మాల్దీవుల పర్యటించడం కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. నాలుగు రోజులపాటు యునైటెడ్ కింగ్‌డమ్, మాల్దీవుల్లో పర్యటించనున్నారు.. ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రధాని మోదీ బ్రిటన్‌కి నాలుగోసారి, మాల్దీవులకు మూడోసారి వెళ్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముందు UKకి వేళ్తారు.. ఈ పర్యటనలో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయనున్నారు. అనంతరం అక్కడి నుంచి మాల్దీవులకు వెళతారు.. జూలై 25, 26 తేదీలలో జరిగే మాల్దీవుల పర్యటన ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది..దౌత్య సంబంధాలు దెబ్బతిన్న తర్వాత మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్తున్నారు. జూలై 26న జరిగే మాల్దీవుల 60వ స్వాతంత్ర్య వార్షికోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా పాల్గొంటారు. మాల్దీవుల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా, అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజు ఆతిథ్యం ఇస్తున్న తొలి విదేశీ ప్రభుత్వాధినేత మోదీ నిలవనున్నారు. ద్వైపాక్షిక వాణిజ్యం దాదాపు 500 మిలియన్ డాలర్లు.. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, పెట్టుబడి ఒప్పందంపై రెండు దేశాలు చర్చిస్తాయి. పునరుత్పాదక ఇంధనం, మత్స్య సంపద సహా కొత్త సహకార రంగాలపై పని చేస్తున్నాయి ఇరు దేశాలు.. మాల్దీవుల రక్షణ సామర్థ్యాన్ని పెంపొందించుకోవడంలో మాల్దీవుల రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడంలో భారత్ సాయమందిస్తోంది. "ఇండియా అవుట్" ప్రచారం ద్వారా అధికారంలోకి వచ్చిన ముయిజు కొన్ని విధానాల కారణంగా భారతదేశం మాల్దీవులు సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి.. మోదీ ప్రభుత్వం ద్వీప దేశానికి చురకలంటిస్తూనే.. దౌత్య సంబంధాలను తిరిగి ప్రారంభించేలా ప్రణాళికను రచించింది. ఆ ఆ "సంబంధాలను ప్రభావితం చేసే లేదా మళ్లీ ప్రయత్నించే సంఘటనలు ఎల్లప్పుడూ ఉంటాయి" అని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మంగళవారం మీడియా సమావేశంలో అంగీకరించారు. భారతదేశం పొరుగు ప్రాంతం మొదటి విధానం మహాసాగర్ (ప్రాంతాలలో భద్రత, వృద్ధి కోసం పరస్పర సహకారం, సమగ్ర పురోగతి) దృక్పథంలో మాల్దీవులు "చాలా ముఖ్యమైన భాగస్వామి" అని మిస్రి అన్నారుమాల్దీవుల మధ్య నావికా విన్యాసాలు సహా బలమైన రక్షణ, భద్రతా సహకారం ఉన్నందున, భారతదేశం దాని రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం ద్వారా మాల్దీవులకు సహాయం చేస్తూనే ఉంది. "సంక్షోభంలో ఉన్నప్పుడు భారతదేశం వారికి కీలకమైన దేశంగా ఉంది. అక్టోబర్ 2024 పర్యటన సందర్భంగా సమగ్ర ఆర్థిక, భద్రతా భాగస్వామ్యం కోసం ఉమ్మడి దార్శనికతను ముయిజు స్వీకరించారు. అది సంబంధాలకు "మార్గదర్శక చట్రం"గా మారిందని అధికారులు తెలిపారు. భారతదేశం ఇప్పటికే మాల్దీవులలో రాయితీ క్రెడిట్, కొనుగోలుదారుల క్రెడిట్ సౌకర్యాల మిశ్రమం ద్వారా అనేక అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేస్తోంది.. నాలుగు దీవులను అనుసంధానించే గ్రేటర్ మాలే కనెక్టివిటీ ప్రాజెక్ట్ ప్రధాన ప్రాజెక్టుగా ఉంది.

## 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు

ఆమోదం తర్వాత శాసనసభలో పూర్తిస్థాయిలో చర్చించాం. దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారు. అలాగే 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందమని ప్రకటించారు. తెలంగాణలో ఇదో కొత్త పరిణామం. సర్వేపై స్వతంత్ర నిపుణుల సలహా కమిటీని నియమించి ఆ కమిటీకి ఇచ్చాం. సర్వే చేసినప్పటికీ డేటా ప్రైవసీ చట్టం ప్రకారం వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదని ఆ వివరాలను బహిర్గత పరచలేదు. కుల గణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి దిక్సూచిలా నిలిచింది. తొలుత కుదరన్న కేంద్ర ప్రభుత్వం కూడా వివిధ రకాల ఒత్తిళ్లతో జన గణనలో కుల గణన చేర్చింది. తెలంగాణ చేసిన సర్వే ఒక దిక్సూచిలా ఉంటుంది. 2018 లో పంచాయతీ రాజ్ చట్టంలో రిజర్వేషన్లు 50 శాతం మించడానికి వీలులేదని పరిమితి విధించారు. ఆ పరిమితిని ఎత్తివేసి ఆ చట్టంలో సవరణలు చేస్తూ ఆర్డినెన్స్ జారీ చేశాం. దానిపై గవర్నర్ గారి కార్యాలయం కోరిన వివరాలను అందించింది. ఆర్డినెన్స్‌కు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పించడమన్నది రెండు వేర్వేరు అంశాలు.దేశంలో 10 శాతం మేరకు EWS రిజర్వేషన్లు కల్పించడంతోనే 50 శాతం పరిమితి అంశం పక్కకు పోయింది. రిజర్వేషన్లకు 50 శాతం పరిమితి అన్న అంశానికి కాలం చెల్లిపోయింది.అనేక అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత వచ్చిన సర్వే ఫలితాల ఆధారంగా 42 శాతం బీసీల రిజర్వేషన్లను అడుగుతున్నాం. ఇది ఎవరో ఒక వ్యక్తి కోసం కాదు. మొత్తం జాతి కోసం అడుగుతున్నాం. వందేళ్ల తర్వాత కుల గణన జరిగింది. రిజర్వేషన్లను సాధించుకోవడానికి మేమంతా సిద్ధమై వచ్చాం. మేం దీనిపై పోరాటం చేస్తాం.." అని వివరించారు.

## అవకాశాలను అందిపుచ్చుకుంటాం

కాబోతోంది. ఇది యావత్ ఎకో సిస్టమ్ ను మార్చబోతుంది. విశాఖపట్నం డేటా సిటీగా అభివృద్ధి చెందుతోంది. అంతర్జాతీయంగా పలు ప్రఖ్యాత సంస్థలో విశాఖలో తమ డేటా సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయి. ఇప్పటివరకు సాంప్రదాయ విద్యావిధానం కొనసాగుతున్న నేపథ్యంలో ఎఐ వంటి అధునాతన సాంకేతికతకు ట్రాన్స్‌ఫార్మేషన్ కష్టతరమైన పనే. అంతర్జాతీయంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యలో ఎఐ స్కిల్ డెవలప్ ప్రోగ్రామ్ లను ప్రవేశ పెడుతున్నాం. ఎఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి పాఠ్యాంశాలతో కరిక్యులమ్ లో సమూల మార్పులు తెస్తున్నాం. రోజువారీ పరిపాలనలో ఎఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం. పాదయాత్ర సమయంలో ప్రజలు సాధారణ ల్యాండ్ రికార్డుల కోస ఇబ్బందులు పడటం నేరుగా గమనించాను. అందుకోసం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎఐ వినియోగం ద్వారా ప్రజలకు సులభతరమైన పౌరసేవలు అందించడంపై దృష్టిసారించాం. మనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రవేశ పెట్టి 600 రకాల పౌరసేవలను ప్రజలకు వేగవంతంగా అందిస్తున్నాం. ఇందుకోసం వివిధ ప్రభుత్వశాఖలను అనుసంధానిస్తూ అతి పెద్ద బ్యాక్ ఎండ్ డేటా లేక్ ను తయారుచేశాం.

## రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ

లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ.. 200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించింది. భవిషత్ లో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఎదిగింది. ఇప్పటి వరకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసింది. ఆర్టీసీ పై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు. ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సి రేషియో 62 శాతం ఉంటే ఇప్పుడు 97 శాతం కి పెరిగింది. మహా లక్ష్మి కి ముందు 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు.

# వేటు పడింది..

# భారత ఉపరాష్ట్రపతి..!?

గీత దాటితే.. వాత పెట్టు డే.. తప్పుకున్నాడా తప్పించారా..!? అనారోగ్య కారణాలతో ఉపరాష్ట్ర పదవికి రాజీనామా...!? భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కి ఏమైంది... నెక్స్ట భారత ఉపరాష్ట్రపతి ఎవరు..!? భారతీయ జనతా పార్టీకి చెందిన జగదీప్ ధంఖర్ ప్రస్తుత ఉపాధ్యక్షుడుగా 2022 ఆగస్టు 11 నుండి అధికారంలో ఉన్నారు. రాజా రాజకీయ పరిస్థితుల దృశ్య ఆయన రాజీనామా చేయడం జరిగింది. ఇంతకీ రాజీ పడ్డాడా? బెదిరించారా? ఎలా తప్పుకున్నాడు? ఎలా తప్పించారు? బిజెపి అగ్రనేతల మనసు నొప్పించాడ? ఇలా ఎన్నో రాజకీయ విభిన్న కోణాల్లో నుంచి జయభేరి సగౌరవంగా అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సీనియర్ జర్నలిస్ట్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...!

జయభేరి, హైదరాబాద్ :

జగదీప్ ధంఖర్ ముందుగా ఈయన గురించి తెలుసుకోవాలంటే చాలానే ఉంది. ఏ పార్టీలోనూ స్థిమితంగా ఉండరు. రాజకీయంగా పదవులు ఎన్ని అనుభవించిన ఎక్కడ కుదురుగా ఉండని మనస్తత్వం. వాస్తవానికి గ్రామీణ నేపథ్యం నుంచి రైతు కుటుంబం నుండి వచ్చిన జగదీప్ న్యాయవాదిగా సేవలు అందించారు. అలాంటి సమయంలోనే దేవీలాల్ ఫాలోవర్గా ఉంటూ జనతదల్లో చురుకుగా పాల్గొన్నాడు. ఆనాడు దేవీలాల్ రాజకీయంలో ఉన్నప్పుడు 500 ట్రాక్టర్లలో మందిని మీటింగ్ కు తీసుకురావడం ఇది చూసి దేవీలాల్ సంతోషపడడం రాజకీయ అడుగులు అప్పుడే పడ్డాయి. దీంతో 1989లో లోక్సభ స్థానాన్ని గెలుచుకున్నారు. ఇక ఆనాటి నుండి రాజకీయంగా ఎదుగుతూ వి.పి. సింగ్ హయాంలో ప్రధాన మంత్రిగా పనిచేసిన వారు మరొకరు చంద్రశేఖర్ హయాంలో కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు కూడా నిర్వహించాడు. కాంగ్రెస్లో ఎమ్మెల్యేగా 12 సంవత్సరాలు సేవలు అందించారు. ఇక 2013లో బిజెపి పార్టీలోకి మారి కన్వీనర్ గా ఎదుగుతూ బెంగాల్ నుండి గవర్నర్ గా ఎన్నికయ్యారు. దీన్నిబట్టి గమనిస్తే ఏ రాజకీయ పార్టీలోనూ స్థిమితంగా ఉండని మనస్తత్వం అని మనకు అర్థమవుతుంది. అంతేకాదు దుందుడుకు స్వభావానికి ఉదాహరణగా బెంగాల్ ముఖ్యమంత్రి మమత జి ప్రవేశ పెట్టిన బిల్లులను అన్నింటిని ఆమోదముద్ర వేయకుండా తనదైన దుందులకు స్వభావంతో ముఖ్యమంత్రి మమతను చాలా ఇబ్బందుల్లోకి గురి చేశాడు. ఎక్కడ కూడా తన పదవీ కాలాన్ని పూర్తిగా చేసిన దాఖలాలు జగదీప్ దంఖర్ కు లేవు. ఎమ్మెల్యేగా కేంద్రమంత్రిగా రాష్ట్ర గవర్నర్గా ఉపరాష్ట్రపతిగా ఇలా అధికారం ఏ పార్టీకి ఉంటే ఆ పార్టీలోకి వెళ్లే మనస్తత్వం గల ఈ రాజకీయ నాయకుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత కూడా తన దుందుడుకు స్వభావాన్ని మార్చుకోకుండా ఏకంగా బిజెపి అగ్ర నేతలపై విరుచుకు పడడం మోదీ అమిత్ షాకు ససేమిరా మింగుడు పడలేదు. రాజ్యసభలో న్యాయ సంహిత బిల్లుపై రాజ్యసభకు చైర్మన్గా వ్యవహరించిన ఉపరాష్ట్రపతి తనదైన దొంగలకు స్వభావంతో నోరు పారేసుకున్నాడు. దీంతో మోడీ అమిత్ షా చేసేదేం లేక కారణాలు ఏమైనాపటికి భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 67 బి ప్రకారం రాజీనామా చేయించారు. కాదు కాదు రాజీనామా చేశాడు భారత ఉపరాష్ట్రపతి. దీనికంటే ముందు ఒక వారం లో ఇంకా నాకు రెండు సంవత్సరాల పదవీకాలం ఉంది నేను రెండు సంవత్సరాలు పూర్తి చేస్తాను అని చెప్పుకొచ్చిన జగదీప్ ఉపరాష్ట్రపతిగా పూర్తికాలాన్ని కొనసాగించలేకపోయారు.

**భారత రాజ్యాంగ ప్రకారంగా బిజెపి ప్రభుత్వం తమకు నచ్చిన వారిని రాష్ట్రపతిగా కూర్చోబెట్టడం నచ్చని వారిని రాజీనామా చేయించడం**



**అలవాటైపోయింది. ఈ మధ్యనే భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఘాటుగా బిజెపి ప్రభుత్వంపై విమర్శలు కూడా చేశాడు. నిజానికి గతంలో బిజెపిలో ఎలాంటి మచ్చ లేకుండా పని చేసిన ఎల్ కె అద్వానీ నీ ప్రధానమంత్రి గా కాకుండా రాష్ట్రపతిగా కూడా చేయకుండా కారణాలు ఏవైనప్పటికీ పూర్తిగా ఇంటిపట్టునే ఉండేలా చేసే ఘనత బిజెపి పార్టీకే చెందుతుంది. అలాగే మరొకరు సీనియర్ బిజెపి లీడర్ వెంకయ్య నాయుడు బహు భాష కోవిదుడు మృదుస్వభావి ఎలాంటి కేసులు గొడవలకు పోనటువంటి నికార్సైన రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్న వెంకయ్య నాయుడు భారత రాష్ట్రపతి పదవికి అర్హులు కాలేకపోయాడు. కేవలం ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు గాని మిగిలిపోయారు. వాస్తవానికి వెంకయ్య నాయుడు రాష్ట్రపతి కావాలని ప్రగాఢ కోరిక ఉన్నప్పటికీ మోడీ అమిత్ చాలా రాజకీయం ముందు సీనియర్ రాజకీయ నాయకుడిగా పేరు తెచ్చుకున్న వెంకయ్య నాయుడు ప్రయత్నం ఫలించలేదు.** ఎందుకంటే ఆనాడు ట్రైబల్ ఉమెన్ గారిని తీసుకువచ్చి రాష్ట్రపతిగా నియమించి ప్రజా ఆమోదం పొందుతుంది బిజెపి ప్రభుత్వం. ఇక ఇప్పుడు ఉపరాష్ట్రపతిగా పనిచేస్తున్న జగదీప్ దందుడుకు స్వభావంతో రాజ్యసభలో మాట్లాడిన మాటలు అమిత్ షాకు మింగుడు పడలేదు





కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్ (జయభేరి),
తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత, కవి, గాయకుడు, రచయిత, సామాజిక ఉద్యమకారులు

కావచ్చు. వెంటనే రాజ్యాంగపరంగా రాజకీయంగా జగదీప్ పై వేటు పడేశాడు. రాజకీయంగా చూసుకుంటే 1969లో అప్పటి రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ మరణించిన తర్వాత వీవీ గిరి ఉపరాష్ట్రపతి నుంచి రాష్ట్రపతి పదవికి అందుకోలేకపోయారు. **ఇలా చూసుకుంటే భారత రాజ్యాంగం ప్రకారం రాజకీయ వ్యూహాల ప్రకారంగానే ఈరోజు భారత ఉపరాష్ట్రపతి జగదీప్ రాజ్యసభ అధ్యక్షుడిగా ఉంటూ అటు బిజెపి సీనియర్ నేతలను ఇటు సుప్రీంకోర్టుపై దుందులకు స్వభావంతో ప్రవర్తించినందుకు భారత ఉపరాష్ట్ర పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఆరోగ్యం బాగాలేదని కారణాలు ఎన్నైనా చెప్పినప్పటికీ రాజకీయంగా వేటు పడిందనే ఊహాగానాలు అంతట వ్యాపిస్తున్నాయి. నిజానికి భారత ఉపరాష్ట్ర పదవి నుంచి బలవంతంగా బెదిరించి బిజెపి నాయకులు రాజీనామా చేయించారా? అన్న విషయం పక్కన పెడితే వాస్తవానికి జస్టిస్ ఇంట్లో నోట్ల కట్టలు ఈ విషయంపై గట్టిగా ప్రశ్నించారు భారత ఉపరాష్ట్రపతి. అలాగే ఢిల్లీ పోలీసులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చి తానేంటో ఉపరాష్ట్ర పదవి అంటే ఏంటో చురకలు పెట్టాడు. ఇదే అమిత్ షా కు నచ్చని పని. మరొకటి 147 మంది లోక్సభ సభ్యులు ఆమోదం వచ్చిన ఒకే సాకుతో దాటవేస్తూ అటు అధికార పక్షం బిజెపి నాయకులను ప్రతిపక్ష ఎంపీల ఆమోదంతో ముందుకు వెళ్లిన ఉపరాష్ట్రపతి ప్రవర్తన తీరుపై అమిత్ షా ఆగ్రహం ఉన్నట్లు తెలిసింది. ఇలా అనేక విషయాల్లో భారత ఉపరాష్ట్రపతి తన దుందుడుకు చర్యలకు కేంద్ర ప్రభుత్వం పెద్దలు మోదీ అమిత్ షా మనసుపై దెబ్బ పడటంతో జగదీప్ ను ఉపరాష్ట్ర పది నుంచి వైదొలగాలని ఆదేశాలు ఇచ్చారు ఏమో తెలియదు కానీ రెండు సంవత్సరాలు ఉంటాను అనుకున్న వ్యక్తి ఉపరాష్ట్రపతిగా తెల్లారేలోగా రాజీనామా చేయాల్సి వచ్చింది.**

ఆల్ ఈజ్ వెల్ అంతపురం కలహాలు బయటికి పొక్కేవి కావు, లోపల దాగేవి కావు.. భారత ఉపరాష్ట్రపతిగా జగదీప్ ధంఖడ్ రాజీనామా తర్వాత మరి నెక్స్ట ఎవరు భారత ఉపరాష్ట్రపతిగా వస్తున్నారు..!? భారత ఉపరాష్ట్ర పదవి ఉద్యోగం ఇప్పుడు ఖాళీగా ఉంది. భారత రాష్ట్రపతి తర్వాత ఉపరాష్ట్ర పదవికి అత్యున్నత అధికారాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పెద్దలను ఎదిరించడమే కాకుండా రాజ్యసభలో దుందుడుకు స్వభావాన్ని ప్రదర్శించినందుకు గాను ఆయన రాజీనామా చేయాల్సింది వచ్చింది. ఈ స్థానాన్ని భర్తీ చేయడానికి బిజెపి నేతలు పక్కా ప్లాన్ వేసుకున్నట్లు తెలుస్తోంది. వాస్తవానికి నితీష్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రి రేస్లో ఉంటున్న సీనియర్ రాజకీయ నాయకులు. అలాంటి వ్యక్తిని భారత ఉపరాష్ట్రపతిగా నియమించడానికి బిజెపి సన్నాహాలు చేస్తోందని సమాచారం. ఒక ముఖ్యమంత్రిగా ఉండాల్సిన వ్యక్తిని భారత ఉపరాష్ట్రపతిగా చేసి పక్కన పెట్టేస్తోందా అన్న అనుమానాలు లేకపోలేదు? ఇదే నిజమైతే ఉపరాష్ట్ర పదవికి నితీష్ ఎన్నిక అవడం నామ మాత్రమే అవుతుంది. బిజెపి తనం చేయాలనుకుంటుందో దక్షిణాదిలో పట్టు కోల్పోతున్న నేపథ్యంలో ఇలాంటి రాజకీయ మార్పులు చేస్తూ తనదైన రాజకీయ అనుభవాలను చూపిస్తున్నారు బిజెపి పెద్దలు మోదీ అమిత్ షా... ఏదేమైనా ఒక పార్టీలో స్థిరంగా ఉండకపోవడం పరిధి దాటి మాట్లాడుతుండడం దుందుడుకు స్వభావం ఇలా ఎన్నో అవలక్షణాలు ఉన్న రాజకీయ నాయకుడు ఎంత పెద్ద పదవిలో ఉన్నా కేంద్ర ప్రభుత్వ పెద్దలు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిందే రాజ్యాంగపరంగా రాజీనామాకు సిద్ధం కావాల్సిందే అన్నది మాత్రం నవీన రాజకీయ నాయకులుగా భవిష్యత్తు నిర్ణయించుకున్న వాళ్ళు తెలుసుకోవాల్సిన సరైన విషయం...

## గంజాయి బ్యాచ్ ఆరాచకాలు

- గంజాయి మత్తులో వ్యక్తి హల్ చల్..
- కారును ఆపి.. బానెట్‌పైకి ఎక్కి...

జయభేరి, హైదరాబాద్, జూలై 23:

మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. మూసాపేటలో నడిరోడ్డుపై హంగామా సృష్టించాడు. ఓ ఫ్యామిలీ ప్రయాణించే కారును ఆపి దాదాగిరికి దిగాడు. కారు బానెట్‌పైకి ఎక్కి ఫ్యామిలీపై దాడి చేయబోయాడు. మేడ్చల్ జిల్లా కూకట్‌పల్లిలో ఓ వ్యక్తి హల్‌చల్ చేశాడు. మూసాపేటలో నడిరోడ్డుపై హంగామా సృష్టించాడు. ఓ ఫ్యామిలీ ప్రయాణించే కారును ఆపి దాదాగిరికి దిగాడు. కారు బానెట్‌పైకి ఎక్కి ఫ్యామిలీపై దాడి చేయబోయాడు. ఆ వ్యక్తి గంజాయి మత్తులు ఉన్నట్లు స్థానికులు చెప్పారు. కారుపైకి ఎక్కి ముందుభాగంలోని అద్దం మీద నుంచి పలుమార్లు కొట్టడానికి ప్రయత్నించాడు. ఆ వ్యక్తిని చూసి కారులోని ఫ్యామిలీ భయపడిపోయింది.స్థానికులు కల్పించుకుని ఆ వ్యక్తిని కారు మీద నుంచి కిందకు దించారు. దీంతో కారులోని ఫ్యామిలీ ఊపిరి పీల్చుకుని అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ ఘటన మంగళవారం రాత్రి జరిగినట్లు తెలుస్తోంది. అలాంటి వ్యక్తులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని నగర వాసులు డిమాండ్ చేస్తున్నారు. మిర్యాలగూడ లో నల్గొండ జిల్లాలో ఆర్టీసీ బస్సు దగ్ధమైన ఘటన కలకలం రేపింది. మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో ఆర్టీసీ బస్సుకు నిప్పుపెట్టారు గుర్తు తెలియని దుండగులు. జులై 22 అర్ధరాత్రి దాటిన తరువాత ఆర్టీసీ బస్సుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మిర్యాలగూడ డిపోకు చెందిన TS05Z0047 నంబర్‌గా గుర్తించారు. రోజువారీగా తడకమళ్ల గ్రామంలోని ప్రధాన బస్‌స్టాప్ కూడలిలో నైట్‌హాల్ట్ కోసం పార్క్ చేసి ఉంచారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, ఈ ఘటనకు తాగుబోతులు లేదా గంజాయి బ్యాచ్ పనిగా అనుమానిస్తున్నారు.స్థానికుల సమాచారం మేరకు మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్, ఎస్ఐ లక్ష్మయ్య సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. బస్సును తగులబెట్టేందుకు ప్రయత్నించిన వారి ఆచూకీ కోసం పోలీసులు ఆరా తీస్తున్నారు.. ఆర్టీసీ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు.

# ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది

**జయభేరి, తుర్కపల్లి, జూలై 23 :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కుమార్తె సక్పాల్ పటేల్ జన్మదినం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 2200 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించి వారు ఒక మంచి స్థాయిలో ఉండాలని తమ అభిప్రాయం అన్నారు. ప్రైవేటు పాఠశాలకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సకల సదుపాయాలను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులు అందరూ టీచర్లు చెప్పినది మంచిగా నేర్చుకొని ఒక మంచి స్థాయికి ఎదగాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలతో మంచి విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విదార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందితే విద్యార్థులకు కలెక్టర్ సైకిళ్లు పంపిణీ చేయడం ఎంతో సంతోషదాయకం అన్నారు. విద్యారులు అందరూ పోటీ తత్వంతో చదువుతూ అందరు మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలన్నారు. వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ దొరకాలంటే తల్లిదండ్రులు పోటీ పడే విధంగా







ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రభుత్వ విద్యా వ్యవస్థకి పెద్దపీట వేసిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఈరోజు ప్రభుత్వ ఎమ్మెల్సీ అయ్యారు ఈ వేదిక నిదర్శనం అన్నారు. ప్రభుత్వ నియోజకవర్గం లోని విద్యార్థులందరికీ ఉచితంగా షూస్ పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం అన్నారు. మన జిల్లాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చదివిన ప్రభుత్వ స్కూల్ నుండి ఈ కార్యక్రమం చేపట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. మన జిల్లా కూడా గత సంవత్సరం విద్యా వ్యవస్థలో చాలా మార్పు వచ్చిందని చెప్పారు.

జిల్లాలో పేద విద్యార్థులని గుర్తించి వారి ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు పరిస్థితి చూసి అ విద్యార్థిని దత్తత తీసుకొని చదివించడం అజృగుతుందన్నారు .గత సంవత్సరం తో పోలిస్తే ఈ సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించిందన్నారు. కొన్ని గ్రామాల్లో మూత పడిన పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాయని అన్నారు. ఈ సంవత్సరం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక అడ్మిషన్స్ వచ్చాయని, ప్రభుత్వ పాఠశాలల మీద నమ్మకం పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి పొలిటికల్ జేఏసీ కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, ఎంఈఓ మాలతి, తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో గీతారెడ్డి ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వెంకటాపురం.. చర్ల మధ్య రాకపోకలు నిలిపివేసిన పోలీస్ అధికారులు

**జయభేరి, వెంకటాపురం :**

వెంకటాపురం చర్ల మధ్య రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వెంకటాపురం ఎస్సై కొప్పుల తిరుపతిరావు పేర్కొన్నారు. భారీగా కురిసిన వర్షాల ఉధృతికి తాత్కాలికంగా వేసిన దారి కొట్టుకపోయిందని కావున చర్ల వెంకటాపురం మధ్య రాకపోకలు నిలిపివేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు గమనించి భద్రాచలం వైపు వెళ్లేవారు ఏటూరునాగారం మణుగూరు మీదుగా వెళ్లవలసినదిగా సూచించారు. జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలి..



## భారీ వర్షా ల దృష్ట్యా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



**జయభేరి, నూగూరు/ వెంకటాపురం :**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల దృష్ట్యా మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డర్ర దామోదర్ బుధవారం మీడియాకు ప్రకటనలో సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు వచ్చే సూచనలు ఉన్నందున మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లొద్దని, పశువుల కాపర్లు వాగులు దాటవద్దని సూచించారు. యాకన్నగూడెం వద్ద కుంగిపోయిన బ్రిడ్జి ప్రవహించే వరద తాకిడికి తాత్కాలికంగా వేసిన రోడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో రాకపోవకులకు ఆటంకం వాటిలిందని, అత్యవసర వైద్య సేవల కొరకు భద్రాచలం వెళ్లేవారు ఎటురునాగారం మణుగూరు మీదుగా భద్రాచలం వెళ్లాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజల ఎవరు బయటకు రావద్దని సూచించారు.

## రాళ్లవాగును పరిశీలించిన కలెక్టర్

**జయభేరి, వెంకటాపురం :**



జిల్లా, మండల స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. బుధవారం మండలంలోని యాకన్న గూడెం రాళ్ళ వాగు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు మరమ్మతులకు గురైన వంతెనను కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎగువ కురిసిన అధిక వర్షాలతో రాళ్లవాగు సమీపంలో తాత్కాలికంగా నిర్మించిన రహదారి వరద నీటి ప్రవాహంతో కొట్టుకుపోయిందని, ప్రజా రవాణా వ్యవస్థ స్తంభించిందని తెలిపారు. వచ్చే మూడు రోజులలో అధిక వర్షాలు పడే అవకాశం ఉందని ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాగులు, వంకలు, చెరువులు, గోదావరి ఉగ్ర రూపం దాల్చి ప్రవహించే అవకాశం ఉందని వరద నీరు చేరి రోడ్లపై వచ్చినప్పుడు ప్రజలు, వాహనాదారులు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరం అయితే తప్ప బయట కు రావద్దని, గోదావరి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజల సౌకర్యార్థం పునరవస కేంద్రం ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారుల ను ఆదేశించారు. వర్షాల ప్రభావంతో పురాతన కాలం నాటి శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉంటున్న వారిని పునరావస కేంద్రాలకు తరలించాలనీ అవసరమైన బోటు రెస్క్యూ టీమ్ సిద్ధంగా ఏటూరు నాగారం అందు బాటులో ఉన్నదని, గర్భిణి స్త్రీలు స్థానిక ఆసుపత్రి తరలించాలనీ వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, దోమల మందు పిచికారి చేయాలనీ గ్రామపంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, జిల్లా మండల స్థాయి అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి నష్టం వాటిల్లకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజీవ రావు, ఎస్సై కొప్పుల తిరుపతిరావు, మండల అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకే సైకిళ్ళ పంపిణీ

- ములుగు కెఎంఆర్ గార్డెన్స్ లో విద్యార్థులకు 100 సైకిల పంపిణీ
- రోటరీ ఇంటర్నేషనల్ 3150 జిల్లా గవర్నర్ డాక్టర్ రామ్ ప్రసాద్

**జయభేరి, ములుగు, జూలై 24 :**



విద్యార్థులకు విత్తమ భవిష్యత్తు లభించాలనే సదుద్దేశంతోనే రోటరీ ఆధ్వర్యంలో సైకిల్ ను పంపిణీ చేయడం జరుగుతుందని రోటరీ ఇంటర్నేషనల్ 3150 జిల్లా గవర్నర్ డాక్టర్ ఎస్ వి రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ములుగులోని కెఎంఆర్ గార్డెన్స్ లో హెల్ప్ టు నీడి అనుబంధంగా రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు సైకిల్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నప్పటి నుంచి ఉత్తమమైన చదువులు చదవాలన్నారు. ముందస్తు ప్రణాళిక లేకుండా ఏ పని చేసినా ప్రయోజనం ఉండదని ప్రతి విద్యార్థి లక్ష్యం నిర్దేశించుకుని చదువు కొనసాగించాలన్నారు. తొందరగా పాఠశాలకు చేరుకొని పాఠశాల ముగిశాక తిరిగి త్వరగా ఇంటికి చేరుకొని మంచిగా చదువుకోవాలనే సదుద్దేశంతో ఈ సైకిల్ లను అందించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తు అందంగా ఉండాలంటే చిన్నప్పటినుంచి మంచిగా చదువుకోవడమే మార్గమని సూచించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు బోధించే పాఠాలతో పాటు సమాజ పరిపక్వతపై పెంచుకోవాలన్నారు. సభ్యత లోపించిన చదువు సమాజానికి చేటన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ దాస జగదీశ్వర్, రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి సాయి రెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, రోటరీ చైర్మన్లు కొడాలి చంటి, కర్ణాకర్ రెడ్డి, హెల్ప్ టు నీడి ఉపాధ్యక్షులు కుక్కల బాబు గౌడ్, పూర్వ అధ్యక్షులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కొడుక్కి భోజనం తెచ్చిన పెద్దిరెడ్డి

**జయభేరి, రాజమండ్రి, జూలై 23:**



ఏపీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న సంగతి తెలిసిందే. మిథున్ రెడ్డికి ఒక పూట ఇంటి భోజనం అందించేందుకు కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, ఆయన తండ్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు రాజమండ్రి జైలు వద్దకు భోజనం తీసుకువచ్చారు. జైల్లో మిథున్ రెడ్డిని కలిసి మాట్లాడారు. అనంతరం జైలు వెలుపల పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, టెర్రరిస్టులను ట్రీట్ చేసే విధంగా ఇక్కడి పరిస్థితులు ఉన్నాయని ఆరోపించారు. మిథున్ రెడ్డి ఒక ఎంపీ అని, ప్రజా ప్రతినిధులకు సౌకర్యాలు, గౌరవం అందించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయపరమైన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. అయితే, వైద్య సమస్య ఉన్నప్పటికీ మిథున్ రెడ్డి ప్రత్యేక సౌకర్యాలు కోరే వ్యక్తి కాదని అన్నారు. తన కుమారుడు ఆరోగ్యంగా, సంతోషంగానే ఉన్నాడని వెల్లడించారు. కోర్టు ఒక పూట ఇంటి భోజనానికే అనుమతించిందని వెల్లడించారు. ఇటువంటి పరిస్థితులను వైసీపీ శ్రేణులు అధిగమిస్తాయని, త్వరలోనే చంద్రబాబు ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయని అన్నారు



## ఘనంగా బండారు జన్మదిన వేడుకలు

- జన్మదినం సందర్భంగా ప్రభుత్వ హాస్పటల్లో రోగులుకు పండ్లు అందజేత

**జయభేరి, పరవాడ:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు స్వగృహం అయినటువంటి పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామం లో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరవాడ గ్రామం నుంచి టీడీపీ నాయకులు బండారు అప్పలనాయుడుకి పుష్ప గుచ్చాలు ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేసారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులను అధిరోహించాలని మనస్ఫూర్తిగా వారు కోరుకున్నారు.పుట్టిన రోజు వేడుకల్లో బాగంగా పరవాడ ప్రభుత్వ హాస్పటల్లో పండ్లు,బన్నలను రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్లివానిపాలెం ఎక్స్ సర్పంచ్ గొర్లి కనకరావు, ఈ బోణంగి ఎక్స్ సర్పంచ్ అట్టా సన్యాసి అప్పారావు,పరవాడ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పయిల బుజ్జి, పైల కృష్ణ, గండి మహేష్, వర్రి చంద్రశేఖర్, పయిల అప్పలనాయుడు ( అప్పి), పయిల వెంకట రమణ, పెదిశెట్టి రామారావు, పైలా సత్యనారాయణ, జనసేన నాయకులు రెడ్డి ఎర్రి నాయుడు, పయిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## బండారు పుట్టినరోజు సందర్భంగా అనాదాశ్రమానికి సరుకులు పంపిణీ



**జయభేరి, పరవాడ:**

తెదేపా రాష్ట్ర కార్యదర్శి,యువనేత బండారు అప్పలనాయుడు పుట్టినరోజు సందర్భంగా తెదేపా నాయకులు బుధవారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా పరవాడ మండలం భరణికం గ్రామాంలో ఉన్న అనాదాశ్రమంలో విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,స్వీట్లు,నిత్యవసర సరుకులను తెదేపా నాయకులు అందజేసి తమ అభిమాన యువ నాయకుడుపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు.భగవంతుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకుని,భవిష్యత్ రాజకీయాల్లో మరింత ఉన్నత పదవిలో ఉండాలని వారంతా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టియన్ టియుసి అధ్యక్షులు రొంగలి గోపాలకృష్ణ,మండల తెలుగుయువత అధ్యక్షుడు పైల చిన అక్కునాయుడు,లోకిరెడ్డి అభినాయుడు,చీపురుపల్లి శ్రీనివాసరావు,బోజంకి నాయుడు,పైల ప్రసాదు,పైల నర్సింగరావు,పైల శ్రీరాంమూర్తి,భరణికం నాయకులు మాజీ సర్పంచ్ బొండా తాతారావు,సీనియర్ నాయకులు దాట్ల గణేష్ రాజు తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల వాహన తనిఖీలు



**జయభేరి, నూగూరు/ వెంకటాపురం :**

మండల కేంద్రంలోని శివాలయం సమీపంలో వెంకటాపురం ఎస్ఐ కొప్పుల తిరుపతిరావు ఆకస్మికంగా వాహన తనిఖీలు నిర్వహించారు.జూలై 28 నుండి ఆగస్టు 3వ తేదీ వరకు మావోయిస్టు వారోత్సవాలు నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు నిఘాను తీవ్రతరం చేశారు.ఈ సందర్భంగా వచ్చి పోయే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సరైన పత్రాలు లేని వాహన యజమానులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ తనిఖీలలో ప్రొహిబిషనరీ ఎస్సైలు సాయికృష్ణ,తిరుపతిరెడ్డి, సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె దవాఖానాను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జయభేరి, తుర్కపల్లి, జూలై 23 :**

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలోని పల్లె దవాఖానను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది ఉన్నారో లేరో పరిశీలించారు. ఎం ఎల్ హెచ్ పి అందుబాటులో లేకపోవడంతో ఎక్కడికి వెళ్లారు అని అడిగారు. ఆసుపత్రికి రోజు ఎంతమంది వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన చిన్నపిల్లల తల్లులని ఏ ఆసుపత్రిలో డెలివరీ జరిగిందని అడిగారు. రెగ్యులర్ చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే తల్లులు డెలివరీ అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ ఫిమేల్ కరీంబి, ఆశా వర్కర్ మంజుల పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి


# కుమ్మరుల బోనాల జాతరను జయప్రదం చేయండి

- ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చు
- కుమ్మరులు రాజకీయంగా ఎదగాలి, ఉన్నత పదవులను అధిరోహించాలి ఏదుకొండల వెంకటేశం



**జయభేరి, కొండమల్లేపల్లి :**

ఈనెల 27న ఆదివారం ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద కుమ్మరి శాలివాహన సంఘం బోనాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర నిర్వహిస్తున్నామని ఏదుకొండల వెంకటేశం అన్నారు. బుధవారం కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్,కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏరుకొండ రాము ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ క్లబ్ కార్యాలయం లో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏదుకొండల వెంకటేశం మాట్లాడుతూ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో బోనాల పండుగ నిర్వహించినట్లుగా జిల్లా స్థాయిలో బోనాల పండుగ నిర్వహించేందుకు జిల్లా స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీకి ఏదుకొండల సత్యవతి వెంకటేశం బోనాల జాతర చైర్మన్గా, రాధారపు బిక్షపతి బోనాల జాతర వైస్ చైర్మన్గా, గంగాధర వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్గా ఎన్నుకున్నామన్నారు.
ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేయాలన్నారు. కుమ్మర్ల శ్రావణమాస తొలి బోనాల జాతరకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కుమ్మరులు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించి కులానికి ఉపయోగపడాలన్నారు. తాను మన కుమ్మరి కులానికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. కుమ్మరులను గ్రామదేవతల వద్ద పూజారులుగా నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతాలన్నారు. కుమ్మరి కుండలో దేవతామూర్తులకు బోనం సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.ప్రతి కార్యానికి కుండని ఉపయోగిస్తారని కుమ్మరుల ప్రాధాన్యత ప్రపంచానికి చాటి చెప్పాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.ఈ సందర్భంగా కుమ్మరి శాలివాహన సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏదుకొండల వెంకటేశం, తోటపల్లి కిరణ్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు తోటపల్లి కిరణ్, మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాదుగుల యాదగిరి, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి దశరథం, తోటపల్లి వెంకటయ్య, బత్తుల కృష్ణయ్య, అంజయ్య, గణపురం యాదయ్య,ఏరుకొండ వెంకటయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి చంద్రమౌళి, మేడిపల్లి జంగయ్య, బత్తుల పరమేష్, బొడ్డుపల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి రమేష్ చంద్ర,తోటపల్లి శ్రీనివాస్,ఏరుకొండ సైదులు, బత్తుల జంగయ్య, ఏరుకొండ రామచంద్రం, తోటపల్లి శ్రీను, నెల్లికండి గోపి,ఏరుకొండ నరేష్, గణపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## నర్సారెడ్డి చొరవతో.. ఆర్టీసీ బస్సు పునరుద్ధరణ

**జయభేరి, వర్గల్, జూలై 23 :**

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి చొరవతో బుధవారం నెంటూర్ నుండి సికింద్రాబాద్ ఆర్టీసీ బస్సు పునరుద్ధరించారు. వర్గల్ మండలం నెంటూర్ నుండి శాఖారం, తునికి ఖల్సా, తునికి బొల్లారం, వంటిమామిడి మీదగా సికింద్రాబాద్ వరకు దీర్ఘకాలంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉంది. అయితే గత కొన్ని నెలల క్రితం జీపీపీ డిపో యాజమాన్యం వివిధ కారణాలతో బస్సును రద్దు చేయగా, ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు బస్సు సౌకర్యం కోల్పోయారు. ఈ క్రమంలో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డి, మాజీ ఎంపీపీ విద్యా కుమార్ తదితరులు ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి దృష్టికి తెచ్చారు. దీంతో ఆయన వెంటనే స్పందించి జిపిపి డిపో మేనేజర్ తో చర్చించి ఆయా గ్రామాల విద్యార్థులు, ప్రజల బస్సు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ క్రమంలో డిపో మేనేజర్ నెంటూర్ బస్సును బుధవారం పునరుద్ధరిస్తూ చర్యలు తీసుకోగా, ఆయా గ్రామాల ప్రజలు నర్సారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న జాతీయ అవార్డు గ్రహీత లావుడి భాష



**జయభేరి, దేవరకొండ :**

మానవసేవే మాధవసేవ అని, ప్రతి ఒక్కరు మథర్ థేరిసాను స్ఫూర్తిగా తీసుకొని సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్,పుడమి రత్న జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత లావుడి బాషా అన్నారు. బుధవారం వారి అన్నయ్య కీర్తిశేషులు లావుడి లచ్చిరాం మొదటి సంవత్సరికం సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో బియ్యం బ్యాగు ను అందజేశారు.నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బంజారా ఎంబ్రాయిడరీ,జువెలరీ పై పరిశోధనలు చేయడానికి వచ్చిన అన్ని రాష్ట్రాల విద్యార్థులతో కలిసి వృద్ధాశ్రమంలోని వృద్ధులతో ఆప్యాయంగా పలకరించారు. మాదాపూర్ లో నీట్ వేర్ డిజైన్ ఫిఫ్త్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు మాట్లాడుతూ సమాజసేవే లక్ష్యంగా, నిరుపేదలకు సేవ చేయడమే దృఢ సంకల్పంతో ఎంతోమంది నిరుపేదలకు వివిధ రకాలుగా అండగా నిలుస్తూ,వివిధ రంగాల్లో అనేక రకమైన సామాజిక సేవలు చేస్తూన్నా విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు లావుడి బాషా కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకృష్ణ, మహిళ వృద్ధ ఆశ్రమం అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి, కేర్ టేకర్ జానకి, వృద్ధాశ్రమంలోని వృద్ధ మాతాలు, వీడిఎస్ సిబ్బంది, పలు రాష్ట్రాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి మహిళ వృద్ధుల ఆశ్రమంలో భోజనాలు, పండ్లు పంపిణి



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సీనియర్ సభ్యురాలు కె.ఏ ఝాన్సీ తన 81వ పుట్టినరోజు సందర్భంగా స్థానిక మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమం దేవరకొండ యందు వృద్ధ మాతలకు పండ్లు, బిస్కెట్స్ పంపిణి చేసి మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా మహిళా ఆశ్రమం అధ్యక్షురాలు మాదిరెడ్డి సంధ్యారెడ్డి ఝాన్సీ మేడం ని శాలువతో సత్కరించి వారి సేవాగుణమును కొనియాడినారు. మా దేవరకొండ పెన్షనర్స్ పెద్దలు తమ పుట్టినరోజులు, పెళ్లిరోజులు సందర్భంగా ఆశ్రమంలో వృద్ధ మాతలకు పండ్లు, భోజనాలు ఏర్పాటు చేయడం ఆనందాన్ని కలిగిస్తుంది అన్నారు. మాతలు దాత ఝాన్సీ ని శతమానం భవతి అని దీవించినారు. దాత ఝాన్సీ మాట్లాడుతూ మా పెన్షనర్ దేవరకొండ సంఘం పెద్దలు తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య తదితరులు మా అవసరాలను తెలుసుకొని సహాయం చేస్తున్నారు. వారి సేవలను మరువలేము అన్నారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ మనమలు ఆశ్రమం కేర్ టేకర్ జానకి, పెన్షనర్స్ సంఘం బాద్యులు గంగిడి దామోదర్ రెడ్డి, కంచర్ల నారాయణ రెడ్డి, ఆకులపల్లి ఐజాక్, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, గుమ్మడవల్లి కోటయ్య, చెన్నయ్య, అలంపల్లి శ్రీనివాస్, మునిని వీరయ్య, అప్పం వీరయ్య, ప్రభాకర్, కర్నాటి సత్యనారాయణ,బలరాములు, మోటమర్రి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## తిప్పేస్వామి ఇంటికి వచ్చిన హోం మంత్రి అనిత

**జయభేరి, మడకశిర:**

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనడానికి రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మడకశిర విచ్చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఇంటికి హోంమంత్రి వెళ్లారు. తెలుగు సాంప్రదాయ పద్ధతిలో బొట్టు పెట్టి పూలు ఇచ్చి హోం మంత్రికి స్వాగతం పలికి సన్మానించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మడకశిర పట్టణంలోని అన్నా క్యాంటీన్ కి వెళ్లారు. భోజనం చేస్తున్న ప్రజలతో రుచి ఎలా ఉంది అంటూ అడిగారు. అన్నా క్యాంటీన్లో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హోం మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేవలం రూ. 5 కే భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాల మహిళలు




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషన్ లో మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగిన నేపథ్యంలో బుధవారం డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సీఐ నరసింహులు హాజరై మాట్లాడారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవడం శుభ పరిణామం అన్నారు.దేవరకొండ డిపో పరిధిలో 1.96 కోట్ల ప్రయాణాలతో రూ.103.91 కోట్ల ఆదాయం ఆర్జించడం గర్వకారణమన్నారు. మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందుతున్నారని తెలిపారు. డిపో మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ. ఉచిత ప్రయాణంతో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నప్పటికీ ఆర్టీసీ సిబ్బంది సహకారంతో అధిగమిస్తున్నామని అన్నారు.ముందు ముందు బస్సుల సంఖ్యను పెంచుకుంటూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినిలకు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ సిబ్బంది, మహిళా ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.



## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ విజయవంతం

**జయభేరి, దేవరకొండ:**




వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొనడం జరిగిందని,మరియు ప్రభుత్వ పాఠశాల,కళాశాలల విద్యార్థుల సైతం బంద్ కు మద్దతు తెలిపారని అన్నారు.
ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ.. ఖాళీగా ఉన్న MEO, DEO పోస్టులు భర్తీ చేయాలని,ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని,పెండింగ్ స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలనీ, అధిక నిధులు కేటాయించాలి డిమాండ్ చేశారు.
అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి,నిధులు ఇవ్వాలని అన్నారు. పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేసి,అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మర్చి, బెస్ట్ అవైలబుల్ స్కీం పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు ఇవ్వాలి.
విద్యార్థులకు ఆర్టీసిలో ఉచిత బస్పాసులు ఇవ్వాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్, లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి NEP2020 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి అయినా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ నాయకులు వట్టేపు శివకుమార్, నాయక్ సిద్ధార్థ్, చక్కని అరవింద్, చీమటశివ,సభవత్ వినోద్,బట్టు శివ, రసమళ్ళ మహేష్,ఆర్,శ్రీకాంత్, ఆర్, మనోజ్, కొర్రగణేష్, భాను, అరవింద్, రాహుల్,ఎస్ఎఫ్ఐ తదితరులు పాల్గొన్నారు.

## 309 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు

**జయభేరి, హైదరాబాద్, జూలై 23:**

రాష్ట్రంలోని వైద్య కళాశాలల్లో 33 స్పెషాలిటీ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న 309 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతులు లభించాయి. ఈ మేరకు ప్రభుత్వం జీఓలు జారీ చేసింది. ఈ క్రమంలో త్వరలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు లభించనున్నాయి.సర్కార్ ఇటీవలే 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చిన విషయం తెలిసిందే. దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతుంది. మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. మెడికల్ కాలేజీల అభివృద్ధి, ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నేషనల్ మెడికల్ కమిషన్ ఇటీవల ప్రశంసించింది. ఒక్క సీటుకు కూడా కోత పెట్టకుండా, ఒక్క రూపాయి జరిమానా విధించకుండా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు కొనసాగిస్తున్నట్టు ఎన్ఎంసీ వెల్లడించింది.



## శ్రీశైల జలాశయానికి భారీగా వరద నీరు..

- జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.80 అడుగులు
- ఇన్ఫ్లో 91,812 క్యూసెక్కులు.. అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులు

**జయభేరి, శ్రీశైలం జూలై 23:**

ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా వరద ప్రభావం కొనసాగుతున్నది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి డ్యామ్లో చేరుతున్నది. ప్రస్తుతం జలాశయానికి 91,812 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తున్నది. ఇక అవుట్ ఫ్లో 1,14,709 క్యూసెక్కులుగా నమోదైంది. ఒక స్పిల్వే గేట్ ఎత్తి 27,52 క్యూసెక్కుల నీటిని సాగర్కు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 20వేల క్యూసెక్కులు విడుదలవుతోంది. ఎడమ గట్టు, కుడిగట్లలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది. ఎడమగట్టు నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు నుంచి 31,870 క్యూసెక్కులు వరద దిగువకు వెళ్తున్నది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 883.80 అడుగుల మేర నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 208.72 టీఎంసీల మేర నిల్వ ఉందని అధికారులు తెలిపారు. అయితే, ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఎగువ ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. వర్షాలు ఇలాగే కొనసాగితే కృష్ణా నదికి వరద ఇంకా పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## భారీగా నృసింహుని హుండీ ఆదాయం

- రూ.2,45,48,023 కోట్ల నగదుతో పాటు, బంగారం, వెండి, విదేశీ కరెన్సీ

**జయభేరి, యాదగిరిగుట్ట, జూలై 23 :**

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి 41 రోజుల హుండీలను బుధవారం లెక్కించారు. 38 గ్రాముల మిశ్రమ బంగారం, రెండు కిలోల 8 00గ్రాముల మిశ్రమ వెండి తో పాటు ₹ 2,45,48,023 (రెండు కోట్ల నలభై ఐదు లక్షల నలభై ఎనిమిది వేల ఇరవై మూడు రూపాయలు) నగదు ఆదాయం హుండీల ద్వారా సమకూరినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్. వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. విదేశీ కరెన్సీ కూడా సమకూరినట్లు ఆయన వివరించారు. అమెరికా 1036 డాలర్లు, ఆస్ట్రేలియా 5 డాలర్లు, ఇంగ్లాండ్ 45 పౌండ్స్, సౌదీ అరేబియన్ 5 రియల్, సింగపూర్ 10 డాలర్స్ , కతర్ 1/2రియల్, ఒమన్ 500 బైస, అరబ్ ఎమిరేట్స్ 70 ధీర మ్స్, శ్రీలంక 500, మలేసియా 23, రింగిట్స్, కెనడా 20 డాలర్స్, బెహ్రెన్ 2. హుండీ లెక్కింపులో అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి కూడా పాల్గొన్నారు.

# జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు

- మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ
- పదేళ్లలో ఒక్క శిక్షణా తరగతి నిర్వహించలే.. ఇప్పుడు నిర్వహిస్తే అడ్డుకోవడమేమిటి
- ప్రెస్ అకాడమీ యూనియన్లకు కాదు.. జర్నలిస్టుల కోసం పనిచేస్తుంది
- ఏ యూనియన్ అయినా శిక్షణ తరగతులు నిర్వహించేందుకు ముందుకు వస్తే తాము సిద్ధంగా ఉన్నాము
- పేర్లు నమోదు చేసుకోవాలని రెండు నెలల ముందే చెప్పాము
- వెనకబడుతున్న జర్నలిజం ను సోషల్ మీడియాతో పోటీపడే విధంగా చేయాలన్నదే లక్ష్యం
- యూనియన్లు నైతిక నియమావళిని పాటించాల్సిన అవసరం ఉంది
- తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి





**జయభేరి, రంగారెడ్డి:**

జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు నిర్వహిస్తున్న రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో సాంకేతికతతో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుంది తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టుల కు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమి అన్ని చర్యలను చెప్పటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు.

ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ, తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా, ఫ్యాక్ట్ చెక్, మొదలగునవి టెక్నికల్ గా ఏలా ఉపయోగించాలో జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ, నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాల పై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం 2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు,ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి, నాయకులు మాజీద్ ,టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,కార్యదర్శి మేకల సత్యనారాయణ, రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ పి.సి. వెంకటేశం, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.



## జై జవాన్ కాలనీ షట్టర్లను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, కాప్రా :**

డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో గల షటర్లనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. GHMC వారు ఖాళీ చేయాలని నోటీసులు రావడంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి అభ్యర్థన మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ తో మాట్లాడి కొన్ని రోజుల పాటు యదావిధిగా షటర్లు నడిపేలా చూడాలని కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జై జవాన్ కాలనీ అధ్యక్షుడు తీరుమలయ్య, BRS పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు యాదగిరి ముదిరాజ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారుల సంఘం కాప్రా వారు నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండాల ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ మైనారిటీ అధ్యక్షులు బద్రుద్దీన్ మరియు బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, యాదగిరి, జాంబవ్, లోకేష్, సాయిలు, నరసింహ, పాపమ్మ, జగమ్మ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, కాప్రా**



రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు IPS ఆదేశాల మేరకు LB నగర్ డీసీపీ పర్యవేక్షణలో రానున్న బోనాలు సందర్భంగా హయత్నగర్ పోలీస్ స్టేషన్లో రౌడీ షీటర్స్ కి కౌన్సిలింగ్ ఇస్తున్న వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి. Dashboard హయత్నగర్ ఇన్స్పెక్టర్ పల్స నాగరాజ్ గౌడ్, DI సంతోష్ కుమార్.

**జయభేరి, హయత్నగర్**

## ఆమె ఇప్పటివరకు తిరిగి రాలేదు



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఐదు సంవత్సరాల క్రితం నేమాని వెంకన్న, నేమాని పల్లవి (22)ని వివాహం చేసుకున్నారు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి మధ్య చిన్న చిన్న విషయాలపై వాగ్వాదాలు జరుగుతున్నాయి. తేదీ 21 ఉదయం 07:30 గంటల సమయంలో నేమాని పల్లవి "పనికి వెళ్తున్నాను" అంటూ తన వస్తువులు బ్యాగ్‌లో వేసుకుని ఇంటిని విడిచిపెట్టి వెళ్లిపోయారు. పిల్లలను ఇంట్లో వదిలిపెట్టి వెళ్లిన ఆమె ఇప్పటివరకు తిరిగి రాలేదు. ఫిర్యాదుదారు ఆమె కోసం చుట్టుపక్కల వెతికినప్పటికీ ఎటువంటి సమాచారం లభించలేదు. ఇట్టి విషయం పై పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేయబడింది. దయచేసి ఎలాంటి సమాచారం ఉన్నా ఈ నంబర్లకు సమాచారం అందించగలరు : 8712662702.

## కనబడుట లేదు



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పరిధిలో నివాసిచే కోడిరేక రవి కుమార్ యొక్క కుమారుడు కొడిరేక సాయి జథిన్ (22) హంటింగ్టన్ అనే నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ మానసికంగా అస్థిరంగా ఉన్న వ్యక్తి. తేది 10 న మధ్యాహ్నం సుమారు 2:00 గంటల సమయంలో ఇంటి నుండి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లిపోయారు. ఇటీవల రెండు రోజుల క్రితం ఆయనను మాదాపూర్, హైటెక్ సిటీ పరిసరాల్లో చూసినట్టు సమాచారం అందింది. అప్పటి నుండి ఆయన మొబైల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. కావున ప్రజలెవరైనా సాయి జథిన్ సమాచారం గానీ, కంటబడిన స్థలం గానీ గమనించినట్లయితే దయచేసి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించగలరని మనవి. దయచేసి ఎలాంటి సమాచారం ఉన్నా ఈ నంబర్లకు సమాచారం అందించగలరు 8712662702.

# ప్రైవేటు విద్యారంగంపై ఉన్న ప్రేమ ప్రభుత్వ విద్య పైన ఉండదా?

- ఫీజుల చట్టం అమలు ఉండదు ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ ఉండదు
- తెలంగాణలో విద్యాశాఖను గాలికి వదిలివేసిన రేవంత్, ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్న విద్యాశాఖ మంత్రిని కేటాయించారా?
- మధ్యాహ్న భోజనానికి నిధులు ఇవ్వరు, మౌలిక సదుపాయాలు లేవు, గురుకులాలలో ఒరిస్సా ఘటనలు జరుగుతున్న ప్రభుత్వ స్పందన కరువు,
- పెండింగ్ ఫీజులు తక్షణమే విడుదల చేయాలి
- ఉద్రికత విద్యార్థి నేతల అక్రమ అరెస్టులు
- అక్రమ అరెస్టులను నిరసనగా రేపు రాష్ట వ్యాప్తంగా ప్రభుత్వ దిష్టి బొమ్మల దగ్ధం పిలుపు




**జయభేరి, హైద్రాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగ సమస్యలు, ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ కై ప్రత్యేక చట్టం చేయాలని, పెండింగ్ స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల నిర్వహించిన పాఠశాలల ఇంటర్ కళాశాల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా ఈ సమస్యలు పరిష్కారానికి నిర్వహించిన చలో సచివాలయం ఉద్రిక్తత కు దారితీసింది.సమస్యలు పరిష్కారానికి లోయర్ ట్యాంక్ బండ్ నుండి ప్రదర్శనగా బయలుదేరిన విద్యార్థి నేతలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పిడి గుద్దులతో బలవంతంగా,అమ్మాయిల సైతం చూడకుండా లాక్కుని పోలీసులు వ్యాన్లలో ఎక్కించి ముషీరాబాద్ బోయిన్ పల్లి లో పాటు నగరంలో పలు పోలీస్ స్టేషన్ లో తరలించారు ఈ సందర్భంగా విద్యార్థి నేతలకు పోలీసులకు తీవ్ర తోపులాట జరిగింది వాగ్దానం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు పుట్ట లక్ష్మణ్, కె.మణికంఠ రెడ్డి (ఏ.ఐ.ఎస్.ఎఫ్) టీ. నాగరాజ్ ,రజనీకాంత్ (ఎస్.ఎఫ్.ఐ) సాయిబోల అనిల్ (పి.డి.ఎస్.యు) పొడపంగి నాగరాజు ,(పి.డి.ఎస్.యు), గడ్డం నాగార్జున, పల్లె మురళి (ఎ.ఐ.ఎఫ్.డి.ఎస్) హకీం నవీద్ (ఏ.ఐ.ఎస్.బి) నితీష్(ఏ ఐ డి ఎస్ ఓ), మనే కుమార్ (ఏ.ఐ.పీ.ఎస్.యు), మొగిలి వెంకట రేడ్డి (పి.డి.ఎస్. యు)లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం వైఫల్యాల ఎండగడుతూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అవుతున్న విద్యారంగానికి ఇచ్చిన హామీల నెరవేర్చలేదు. రాష్ట్రంలో నూతన విద్యా విధానాన్ని పరోక్షంగా అమలు చేస్తూ ఈ రాష్ట్ర విద్యా రంగాన్ని బిజెపి చేతిలోకి పెట్టే కుట్రలు చేస్తుంది. రాష్ట్రంలో 2253 ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం లేదు, 1500 పైగా పాఠశాలలో టాయిలెట్స్ లేవు, 28 వేల పైగా పాఠశాలలో కంప్యూటర్స్ లేవు, ఇంగ్లీష్ మీడియం ఇతర రాష్ట్రాల మీడియాలో మాదిరి కన్నడ ఉర్దూ మలయాళం చదువుతున్న విద్యార్థులకు రావాల్సిన పాఠ్యపుస్తకాలు అందలేదు రెండు జతలు యూనిఫామ్స్ ఇవ్వాల్సిన ప్రభుత్వం ఒక జత మాత్రమే ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టులు భర్తీ చేసి నారూ. ఇంకా 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. గత ప్రభుత్వం పాఠశాలలో బ్రేక్ ఫాస్ట్ పథకం తీసుకొచ్చిన దానిని అమలు చేయడం లేదు, మధ్యాహ్నం భోజనానికి పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు ఇవ్వాల్సిన ఉన్న వాటిని పెంచడం లేదు, లైబ్రరీలు, త్రాగునీరు , ప్రహరీ గోడలు, టాయిలెట్స్ అదనపు గదులకు నిధులు ఇవ్వలేదు, పాఠశాల విద్యా రంగం తీవ్ర సంక్షోభంలో నెట్టి వేయబడింది.

ప్రైవేటు,కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజు దోపిడీకి అడ్డు అదుపు లేదు ఎల్కేజీ నుండి లక్షల ఫీజులు వసూలు చేస్తున్నారు. అడ్మిషన్లు పేరుతో డొనేషన్లు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అమ్మతో లక్షల రూపాయల దందా కొనసాగిస్తున్న ప్రభుత్వం నియంత్రం లేదు. రాష్ట్రంలో తక్షణమే ఫీజు నియంత్రణ కోసం ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాం. గురుకులల్లో కనీసం సౌకర్యాలు లేవు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతవరుసగా 93 మంది చనిపోయినారు. దీనికి కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చేయడం లేదు గురుకులల్లో ఆ శాస్త్రీయంగా తీసుకొని వచ్చిన సమయపాలన మార్చాలి అద్దెభవనలు నడుస్తున్న 662 గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయడంలోను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుంది. తక్షణమే ఫీజు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం ఇంటర్ విద్యాలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ లెక్చరర్స్ పోస్టులు భర్తీ చేయాలి పాఠశాల విద్యా లో ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈవో పోస్టులను తక్షణమే భర్తీచేయాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరీక్షంగా NEP 2020 ను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి,NEP 2020 అమలు చేయకుండా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తుంది. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించి బడి బస్సులు నడపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో తీవ్ర ప్రతిఘటనలు రేవంత్ ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి దగ్గరే విద్యా శాఖ ఉన్నప్పటికీ కనీసం ఒక రివ్యూ కూడా చేయలేదని కనీసం ఒక విద్యా సంస్థను కూడా సందర్శనలేదని ప్రభుత్వ విద్యారంగా బలోపేతం కాకుండా ప్రైవేటు విద్యా సంస్థలను సందర్శిస్తున్నారని విమర్శించారు. బందు సందర్భంగా మంచిర్యాల భువనగిరి కొత్తగూడెం జిల్లాలో అక్రమంగా అరెస్టు లు చేశారు. సచివాలయానికి వచ్చి మంత్రులకు సమస్యలు చెప్పాలని వస్తున్న విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులను ఖండిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయాలని విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.

# పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్ల పంపిణీ

- ముఖ్య అతిథిగా కార్పొరెటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి



**జయభేరి, సరూర్నగర్ :**

జిహెచ్ఎంసి సరూర్నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుజాత ఆధ్వర్యంలో గడ్డిన్నారం డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ బస్సు స్టాప్ వద్ద పారిశుద్ధ్య సిబ్బందికి పీపీఈ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం ప్రజల కోసం శ్రమిస్తున్న పరిస్థితుల్లో, వారి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యత మనదే. పీపీఈ కిట్లు అందించడం ద్వారా వారి భద్రతను సమర్థంగా కాపాడగలగుతాం. ప్రజలు కూడా పరిశుభ్రత కోసం తమ వంతు బాధ్యతను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో GHMC డిప్యూటీ కమిషనర్ సుజాత, శానిటేషన్ డి.ఈ చందన, సూపర్వైజర్ బుచ్చయ్య, ఎస్ఎఫ్ఏలు పాండు, యాకయ్య, సాయి, పారిశుద్ధ్య సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఈ నెల 26 తేదీన బీఆర్ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు



**జయభేరి, ఉప్పల్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విషప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను బీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి తెలియజేయనున్న కేటీఆర్, హరీష్‌రావు. ఈ నెల 26 వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో గల VNR Garden లో ఫంక్షన్ హాల్లో కేటీఆర్, హరీష్‌రావు అధ్యక్షతన జరగనున్న శిక్షణ కార్యక్రమం. డా. ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, BRS పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ అంజయ్య,BRS పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, నాగేశ్వర్ రావు, అరిటి కాయల భాస్కర్, బేతాళ బాలరాజు, పిల్లి నాగరాజు BRSV నాయకులు జై కృష్ణ, సంపత్ ,దినేష్, అద్వైత్, BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీర్జాదిగూడ కమాన్ వద్ద రోడ్డుపై గుంత

- ట్రాఫిక్ ఇబ్బందులకు చెక్
- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఆదేశాలతో అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య చర్యలు.. వాహనదారులకు వెసులుబాటు



**జయభేరి, మేడిపల్లి, జూలై 23:**

పీర్జాదిగూడ కమాన్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఈ గుంత కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం పీక్ అవర్‌లో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం ట్రాఫిక్ శాఖ దృష్టికి వెళ్లిన వెంటనే ఘట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య మరియు ట్రాఫిక్ సిబ్బంది సంఘటితంగా స్పందించి, సంబంధిత ప్రాంతానికి చేరుకున్నారు. వారు రోడ్డులో ఏర్పడిన గుంతను తక్షణమే పూడ్చడం, అక్కడి వాటర్ లాగిన్‌ను శుభ్రపరచడం ద్వారా ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా ప్రవహించేలా చేశారు. వాహనదారులు అధికారులు తీసుకున్న తక్షణ చర్యలను అభినందిస్తున్నారు. ఇటువంటి సమస్యలు మున్ముందు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకోవాలంటూ స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




## మరో దళపతి అంటూ కామెంట్

సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాల కోసం ప్రేక్షకులు ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తుంటారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం కూలీ. ఈ మూవీ ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ సినిమాకు దర్శకత్వం వహించిన లోకేష్ కనగరాజ్ తాజాగా ఆసక్తికర విషయాలను వెల్లడించారు. సూపర్ స్టార్ రజనీకాంత్ 'కూలీ' సినిమాను డబ్బింగ్ స్టూడియోలో చూశారు. ఆ తర్వాత నన్ను హగ్ చేసుకున్నారు. 'నాకు ఇది దళపతిలా అనిపించింది' అని చెప్పారు. ఆ రోజు రాత్రి నేను చాలా ప్రశాంతంగా నిద్రపోయాను అంటూ అనుభవాన్ని పంచుకున్నారు లోకేష్.

ఈ వ్యాఖ్యలతో రజనీకాంత్ అభిమానుల్లో ఆసక్తి రెట్టింపు అయింది. 1991లో మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన దళపతి సినిమా, రజనీ కెరీర్‌లో ఎమోషన్, పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌లకు మారుపేరు. అలాంటి సినిమాను గుర్తు చేయడం అంటే, కూలీపై ఎంత కాన్ఫిడెన్స్ ఉందో అర్థమవుతోంది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో లోకేష్ మాట్లాడుతూ, ముందు రజనీ సార్ కోసం ఒక ఫాంటసీ సినిమా కథను రాశా. ఆయన వెంటనే ఓకే చెప్పారు. కానీ సెట్స్‌పైకి వెళ్లాలంటే ఏడాదిన్నర పడుతుంది. అందుకే కూలీ కథతో ముందుకెళ్లాను. రజనీ సార్ లాంటి వారికైతే మనం ఏ కథనైనా రాయొచ్చు. ఆయనకు ఉన్న లార్జర్ దాన్ లైఫ్ ఇమేజ్‌ను 'కూలీ'లో ప్రెజెంట్ చేసేందుకు కొత్త టెక్నిక్స్, స్టైల్ ట్రై చేశాను. అయినా ఇది పూర్తిగా రజనీకాంత్ సినిమానే అని వివరించారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో పలు ఇండస్ట్రీలకి సంబంధించిన స్టార్స్ నటించారు. నాగార్జున (టాలీవుడ్), ఆమిర్ ఖాన్ (బాలీవుడ్), ఉపేంద్ర (కన్నడ), , సౌబిన్ షాహిర్ (మలయాళం), ఇంకా పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ తో అభిమానులను ఉర్రూతలూగించనుంది. ఇప్పటికే ఆ పాట సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ చిత్రం టెక్నికల్ గా అత్యున్నత స్థాయిలో రూపొందుతోంది. 'ఖైదీ', 'మాస్టర్', 'విక్రమ్', 'లియో' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాల తర్వాత లోకేష్ దర్శకత్వంలో వస్తున్న 'కూలీ'పై ప్రేక్షకుల అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడలో గ్రాండ్ రిలీజ్ చేయనున్నారు.

## విజయ్ దేవరకొండ ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్..



సినీ నటుడు విజయ్ దేవరకొండ ఇటీవల డెంగ్యూతో బాధపడి ఆసుపత్రిలో చేరిన విషయం తెలిసిందే. తాజా సమాచారం మేరకు ఆయన పూర్తిగా కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినట్టు తెలుస్తుంది. ఆయనకు వైద్యం అందించిన ప్రైవేట్ ఆసుపత్రి వర్గాల నివేదిక ప్రకారం, విజయ్ త్వరితగతిన కోలుకుంటున్నారని తెలుస్తుంది. విజయ్ దేవరకొండ టీమ్‌కు చెందిన సభ్యుడు ఒకరు ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ, ప్రారంభంలో ఆయనకు జ్వరం మాత్రమే ఉండడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకున్నారు. కానీ పరీక్షలలో డెంగ్యూ వచ్చిందని నిర్ధారణ కావడంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. అక్కడ మూడు రోజుల పాటు చికిత్స తీసుకుని తాజాగా డిశ్చార్జ్ అయ్యారు అని వివరించారు.

విజయ్ దేవరకొండ ఆసుపత్రిలో చేరాడని వార్త బయటకు రావడంతో ఫ్యాన్స్ ఆందోళన చెందారు. ఇప్పుడు ఆయన కోలుకొని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యాడని తెలిసి కుదుటపడ్డారు. ఇక విజయ్ దేవరకొండ నటించిన తాజా చిత్రం 'కింగ్‌డమ్' జూలై 31న విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ప్రమోషనల్ వీడియోలు ముందుగానే చిత్రీకరించగా, అవి త్వరలో విడుదల కానున్నాయి. కోలుకున్న వెంటనే విజయ్ ప్రమోషన్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొననున్నారని సమాచారం. ఈ నెల 26న 'కింగ్‌డమ్' ట్రైలర్ విడుదల కానుండగా, జూలై 28న ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగనుంది. విజయ్ దేవరకొండ ఆ ఈవెంట్‌కు హాజరవుతారని చిత్ర బృందం వెల్లడించింది. ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా, ఫార్చ్యూన్ 4 సినిమాస్ మరియు సితార ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా నాగవంశీ పలు ఇంటర్వ్యూలు ఇస్తూ మూవీపై ఆసక్తిని పెంచుతున్నారు. కింగ్‌డమ్ చిత్ర విడుదల ఇప్పటికే అనేక వాయిదాలు ఎదుర్కొంది. మొదట మే 30కి, ఆ తర్వాత జులై 4కి, చివరికి జూలై 31కి వాయిదా పడింది.మరి ఈ చిత్రంతో అయిన విజయ్ దేవరకొండకి మంచి విజయం దక్కుతుందా లేదా అనేది చూడాలి. అయితే విజయ్ అభిమానులు అతని ఆరోగ్యం విషయంలో వచ్చిన అప్డేట్ తో ఊపిరి పీల్చుకోగా, ఇప్పుడు అతని సినిమా విడుదల కోసం ఎదురుచూస్తున్నారు.

## అదృష్టం కొద్దీ వచ్చిన అవకాశం..




'కన్నప్ప' సినిమాతో తొలిసారి టాలీవుడ్ తెరపై మెరిసిన తార ప్రీతి ముకుందన్. 'కన్నప్ప'ను వీక్షించిన యువతరం ప్రీతి ముకుందన్ అందచందాల గురించి ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. ఓ విధంగా ఈ తమిళ సోయగం ఆ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పొచ్చు. 'కన్నప్ప'లో ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు ప్రీతి ముకుందన్. ' 'కన్నప్ప' ఓ అరుదైన అవకాశం. అదృష్టం కొద్దీ వచ్చిన అవకాశం అది. ఈ సినిమాలో ప్రభాస్‌తో కలిసి నటించడం ఎప్పటికీ మరిచిపోలేని అనుభవం. ఆయన చాలా స్వీట్ పర్సన్. ఆయన ఎక్కడుంటే అక్కడ పాజిటివిటీ ఉంటుంది. ఆ ప్రత్యేకత స్క్రీన్‌పై కూడా కనిపిస్తుంది. పాన్‌ఇండియా సూపర్‌స్టార్ అయినా.. ఎక్కడా ఆ భేషజం ఆయనలో కనిపించదు. సెట్‌లో అందర్నీ గౌరవిస్తారాయన. ఎవర్నీ చిన్నచూపు చూడరు.' అంటూ చెప్పుకొచ్చింది ప్రీతి ముకుందన్.

## అంత బిల్డప్ ఇచ్చారుగా..



థియేటర్స్ లో డబుల్ డిజాస్టర్ అయ్యింది. అంతేకాదు భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది ఈ సినిమా.. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా థియేటర్ పేక్షకులను దారుణంగా నిరాశపరిచింది. కానీ ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలో దుమ్మురేపుతోంది. ఇంతకూ ఆ సినిమా ఏదో తెలుసా.. బాలీవుడ్ లో తెరకెక్కిన బెల్ బాటమ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. వాణి కపూర్, అక్షయ్ కుమార్ నటించిన ఈ సినిమా రూ. 150 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కింది. వాణి కపూర్, అక్షయ్ కుమార్ నటించిన ఈ సినిమా 2021 ఆగస్టు 19న విడుదలైన ఈ స్పై థ్రిల్లర్ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కరోనా నుంచి కోలుకునే సమయంలో విడుదలైన ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. రూ. 150 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన 'బెల్ బాటమ్' మొదటి రోజున కేవలం రూ. 2. 75 కోట్లు సంపాదించింది. ఈ సినిమా 1980ల నేపథ్యంలో జరుగుతుంది. వాణి కపూర్ అక్షయ్ భార్యగా యాక్ట్ చేసింది. హుమా ఖురేషి, ఆదిల్ హుస్సేన్, అనిరుద్ధ్ దేవ్ కూడా కీలక పాత్రల్లో ఆకట్టుకున్నారు. ఈ సినిమా ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. ఓటీటీలో ఈ సినిమా ప్రేక్షకులను విశేషంగా ఆట్టుకుంటుంది. థియేటర్స్ లో డిజాస్టర్ అయిన ఈ సినిమాను ఓటీటీ ఒకింత కాపాడిందనే చెప్పాలి.

## సూర్య, RJ బాలాజీ, డ్రీమ్ వారియర్ పిక్చర్స్ మాగ్నమ్ ఓపస్ 'కరుప్పు'



సూర్య తన మాగ్నమోపస్ మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ #సూర్య45 కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపారు. ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని అనేక విజయవంతమైన చిత్రాలను నిర్మించడం ద్వారా పేరును తెచ్చుకున్న నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. తమిళం, తెలుగు, హిందీ పరిశ్రమలలో పాపులర్ కంటెంట్‌ను అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని స్కేల్, కంటెంట్ రెండింటినీ దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకగా తెరకెక్కిస్తోంది.సూర్య ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న 'కరుప్పు' ఫస్ట్ లుక్ టీజర్ సూర్య బర్త్‌డే సందర్భంగా రిలీజ్ అవ్వడంతో ఫ్యాన్స్‌కి ఇది డబుల్ ట్రీట్ అయింది. టీజర్ ఓ మాస్ పండుగలా ఉంటుంది. సూర్య పవర్‌ఫుల్ అవతార్‌లో అదిరిపోయే లుక్‌తో కనిపించారు. ఆ ఇంటెన్సిటీ, ఆ స్క్రీన్ ప్రెజెన్స్ అంచనాలుకు మించి వుంది.

1 నిమిషం 38 సెకన్ల టీజర్‌లో మాస్ మోమెంట్స్, ఫైర్ విజువల్స్, పవర్ ఫుల్ బీజీఎం అన్నీ అద్భుతంగా వున్నాయి.ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా, ఆయనకు మాస్ జానర్‌లో చేసిన తొలి ప్రాజెక్ట్. సోషల్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న బాలాజీ ఇప్పుడు సూర్యతో కలిసి ఒక స్ట్రాంగ్, కమర్షియల్ సినిమాని తీసుకొచ్చారని టీజర్ చూస్తే అర్థమౌతోంది. జీకే విష్ణు సినిమాటోగ్రఫీ చాలా గ్రాండ్‌గా ఉంది. ప్రతి సీన్ లో గ్రాండ్ నెస్ కనిపిస్తోంది. సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు జోష్ తీసుకొచ్చింది. సాయి ప్రస్తుతం యంగ్ మ్యూజిక్ సెన్సేషన్‌గా ఎదుగుతున్నాడు, ఈ మూవీ అతని కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ కానుంది. అరుణ్ వెంజరాముడు ప్రొడక్షన్ డిజైన్ విజువల్స్‌కి మంచి డెప్త్ వచ్చేసింది. ఎడిటింగ్ లో కలైవాణన్ కట్‌లూ పర్ఫెక్ట్, పేస్ తగ్గకుండా స్టైల్ చూపించారు. యాక్షన్ కొరియోగ్రఫీ అదిరిపోయింది. అన్బరివ్, విక్రమ్ మోర్ కలిసి పర్ఫెక్ట్ మాస్ సీక్వెన్స్‌లు అందించారు. త్రిష లుక్‌ని మాత్రం ఇంకా రివీల్ చేయలేదు, థియేట్రికల్ ట్రైలర్ కోసం హోల్డ్ చేసారు. ఇతర క్యాస్టింగ్ కూడా చాలా బలంగా ఉంది. ఇంద్రన్స్, స్వసిక, అనఘ మాయ రవి, శివధా, నట్టి, సుప్రీత్ రెడ్డి ఇలా ఒక్కొక్కరు బలమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాని ఫెస్టివల్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఈ టీజర్ చూసాక కరుప్పు మాస్‌కి ఓ గిఫ్ట్‌లా రాబోతుందని అర్థమౌతోంది. పండగ సెలబ్రేషన్ ఇప్పుడే మొదలైంది.

తారాగణం: సూర్య, త్రిష, ఇంద్రన్స్, నట్టి, స్వసిక, అనఘ మాయ రవి, శ్శివాడ, సుప్రీత్ రెడ్డి

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. **Cell: 9391 544 889. RNI No: TGTEL/25/A0314.** email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com